# ముసునూరి నాయకులు.. ఉత్తర తెలంగాణ పాలకులు




### కాకతీయ అనంతర యుగం

- జునాఖాన్ 1323లో కాకతీయ సామ్రాజ్యంపై దండయాత్ర చేసి వారి రాజధాని వరంగల్‌ను ఆక్రమించి, దానికి సుల్తాన్‌పూర్‌గా నామకరణం చేశాడు. దీంతోపాటు తన ప్రతినిధిగా 'మాలిక్ నబీ'ని నియమించి వెళ్లాడు. కాకతీయ, మదురై రాజ్యాలను ఢిల్లీ సామ్రాజ్యంలో విలీనం చేశాడు. దీంతో ఆ రెండు రాజ్యాలు ఢిల్లీ సామ్రాజ్యంలో రెండు రాష్ట్రాలుగా ఏర్పడ్డాయి. ఓరుగల్లుకు 'మాలిక్ బర్వన్ ఉద్దీన్' గవర్నర్‌గా నియమించబడ్డాడు. మదురై రాష్ట్రానికి జలాలుద్దీన్ హసన్‌షా రాజుగా నియమితుడయ్యాడు.
- ఓరుగల్లుకు 'మాలిక్ మక్బూల్' వజీరయ్యాడు. ప్రతాపరుద్రుని కాలంనాటి గన్నమ నాయుడు మతం మార్చుకొని మాలిక్ మక్బూల్‌గా మారాడు.
- మహ్మదీయులు దక్షిణాపథంపై దండెత్తే నాటికి దక్షిణాపథంలో నాలుగు ప్రధాన రాజవంశాలు ఏలుబడిలో ఉండేవి అవి..

1. యాదవులు - దేవగిరి
2. కాకతీయులు- ఓరుగల్లు
3. హొయసాలులు- కర్ణాటక
4. పాండ్యులు- మదురై

- దక్షిణాపథంపై మొదటి మహ్మదీయ దండయాత్ర 1295లో యాదవుల రాజధాని దేవగిరిపై జరిగినది.
- నేటి ఆంధ్రదేశంపై (ఆంధ్ర, తెలంగాణ) మహ్మదీయులు 1303 నుంచి 1323 వరకు ఐదు దండయాత్రలు చేశారు.

**మొదటి దండయాత్ర**
- ఆంధ్రదేశంపై మొదటి మహ్మదీయ దండయాత్ర 1303లో జరిగింది
- అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో మాలిక్ ఫక్రుద్దీన్ జునా నాయకత్వంలో ఈ దండయాత్ర జరిగింది.
- కాకతి ప్రతాపరుద్రుడు ఈ దండయాత్రను తిప్పి కొట్టాడు. కాకతీయ సైన్యం తురుష్కుల దండయాత్రను గర్వభంగం చేసినదని ''వెలుగోటి వారి వంశావళి'' పేర్కొన్నది

**రెండో దండయాత్ర**
- అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో మాలిక్ కపూర్ నాయకత్వంలో రెండో దండయాత్ర జరిగింది. ప్రతాపరుద్రుడు ఓడిపోయి సంధి చేసుకుని కప్పం చెల్లించేందుకు అంగీకరించాడు

**మూడో దండయాత్ర**
- ముబారక్ ఖిల్జీ కాలంలో ఖుస్రూల్‌ఖాన్ నాయకత్వంలో మూడో దండయాత్ర జరిగింది

**నాలుగో దండయాత్ర**
- ఘియాస్‌వుద్దీన్ కాలంలో జునాఖాన్ నాయకత్వంలో వరంగల్‌పై దాడి జరిగింది

**ఐదో దండయాత్ర**
- వరంగల్‌పై చివరి మహ్మదీయ దండయాత్ర
- ఈ దండయాత్రతో కాకతీయ రాజ్యం పతనం అయ్యింది
- ప్రతాపరుద్రుడు నర్మదా నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు
- కాకతీయ రాజ్యం ఢిల్లీ సుల్తానత్‌లో విలీనం అయ్యింది
- ముస్లింల పాలనలో ఆంధ్రదేశంలో నెలకొన్న అరాచక పరిస్థితులను గురించి వర్ణించినది
- విలసతామ్ర శాసనం- ప్రోలయ నాయకుడు
- మదురా విజయం - గంగాదేవి
- ఆంధ్రదేశంలో మొదటిసారిగా తురుష్కుల పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమం నడిపింది - ముసునూరి నాయకులు
- దక్షిణ భారతదేశంలో మహ్మద్‌బీన్ తుగ్లక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు జరిగాయి. వ్యతిరేక ఉద్యమాలు స్వతంత్ర రాజ్యాల కోసం జరిగాయి. ప్రతాపరుద్రుని కొలువులో సేనాని అయిన రేచర్ల 'సింగమ నాయకుడు' దక్షిణ తెలంగాణలో స్వతంత్రించి 'పద్మనాయక' లేదా 'రేచర్ల వంశం' స్థాపించాడు. ఉత్తర తెలంగాణ, ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి ముస్లింలను పారదోలి 'రేఖపల్లి' (ఖమ్మం) రాజధానిగా ప్రోలయ స్వతంత్ర రాజ్యం స్థాపించాడు.
- దక్షిణ తీరాంధ్రలో 1325 నాటికే ప్రోలయ వేమారెడ్డి రెడ్డి రాజ్యం స్థాపించాడు. 'అద్దంకి' రాజధానిగా చేసుకున్నాడు. రాయలసీమలో 'అరవీటి' సోమదేవరాజు స్వతంత్రించాడు. కంపిలిలో '1336'లో హరిహర బుక్కరాయలు విజయనగర సామ్రాజ్యం స్థాపించారు. నస్రత్ ఖాన్ 'బీదర్'లో స్వతంత్ర రాజ్యం స్థాపించడానికి ప్రయత్నించి విఫలమయ్యాడు. 1347లో హసన్‌గంగూ గుల్బర్గాలో బహమనీ రాజ్యం స్థాపించాడు.
- మహ్మద్‌బిన్ తుగ్లక్ ఢిల్లీ సుల్తాన్‌గా ఉన్న సమయంలో దక్షిణ భారతంలో ఏర్పడిన రాజ్యాలు..

1. 1324 - రేచర్ల వెలమ వంశం: సింగమనాయుడు
2. 1325 - ముసునూరి వంశం: ప్రోలయ నాయకుడు
3. 1325 - రెడ్డి రాజ్యం: ప్రోలయ వేమారెడ్డి
4. 1336 - విజయనగర రాజ్యం : హరిహర, బుక్కరాయలు
5. 1347- బహమనీ రాజ్యం: హసన్ గంగూ

**ముసునూరి నాయకులు**
- ముసునూరు అనే గ్రామం కృష్ణా జిల్లా ఉయ్యూరు తాలూకాలో ఉంది. ఇప్పటికీ ఈ గ్రామంలో కోట శిథిలాలు ఉన్నాయి. వీరు కమ్మ కులస్థులు. కాకతీయ పతనానంతరం ముస్లింల వశమైన తెలంగాణ ప్రాంతంలో చెలరేగిన అసంతృప్తిని అవకాశంగా తీసుకొని ఈ వంశానికి చెందిన ప్రోలయ నాయకుడు భద్రాచలం ప్రాంతంలోని 'రేఖపల్లి'ని రాజధానిగా చేసుకొని ముస్లింలతో పోరాడాడు. ఈ పోరాటంలో ప్రోలయ నాయకునికి పినతండ్రి కుమారుడు కాపయ నాయకుడు, వేంగి పాలకుడు వేంగ భూపాలుడు, మొదలైన వారు సహాయం చేశారు. ఇలా 'రేఖపల్లి'లో స్వతంత్ర రాజ్యస్థాపన చేశాడు. ఇతని మంత్రి కుమారునికి అన్నయ మంత్రి 'విలాస' గ్రామం దానం చేస్తూ తామ్ర శాసనం వేయించాడు. అన్నయ మంత్రికి 'ఆంధ్ర భూమండలాధ్యక్ష సింహాసన ప్రతిష్ఠాపనా చార్య' అనే బిరుదు ఉంది.
- ప్రోలయ నాయకునికి సంతానం లేనందువల్ల ఇతని మరణం తర్వాత 'కాపయ నాయకుడు' రాజయ్యాడు. 75 మంది నాయకుల సహాయంతో (సింగమనేడు, వేమారెడ్డి మొదలైన వారు..) ఓరుగల్లును ముట్టడించి ముస్లింలతో పోరాటం కొనసాగించి క్రీ.శ. 1336లో ఓరుగల్లును ఆక్రమించాడు. దీంతో 'మాలిక్ మక్బూల్' పారిపోయాడు. ఓరుగల్లు రాజధానిగా ఉత్తర తెలంగాణను కృష్ణానది నుంచి గోదావరి వరకుగల ఉత్తర తీరాంధ్ర ప్రాంతాన్ని పరిపాలించాడు. విస్తరణ కాంక్షతో రేచర్ల సింగమనేని రాజ్య భాగాలైన పిల్లలమర్రి, ఆమనగల్లు, వాడపల్లి ప్రాంతాలను ఆక్రమించి ఎరబోతు లెంకను నియమించాడు. తీరాంధ్ర ప్రాంతంలో తన ప్రతినిధులను నియమించాడు.

i. కోరుకొండ ప్రాంతంలో కూన నాయకుడిని నియమించాడు.
ii. సబ్బినాడు (కరీంనగర్) ముప్పు భూపాలుడిని నియమించాడు.

- కాపయనాయకునికి 'ఆంధ్ర సురత్రాణ', ఆంధ్రదేశాధీశ్వర అనే బిరుదులు ఉన్నాయి. 'అల్లా ఉద్దిన్ హసన్ గంగూ బహమనీ షా' బిరుదు లేదా జాఫర్‌ఖాన్ పేరుతో 1347లో 'గుల్బర్గా'లో బహమనీ రాజ్య స్థాపన చేశాడు. అందుకు కాపయనాయకుడు సహాయం చేశాడు. సహాయం మర్చి విశ్వాసఘాతుకానికి పాల్పడ్డ హసన్ గంగూ చివరికి 1350లో ఓరుగల్లుపై దాడి చేశాడు.
- ఈ దాడిలో కాపయ నాయకుడు 'కౌలాస్' (నిజామాబాద్) దుర్గాన్ని వదులుకున్నాడు. 1356లో మరోసారి హసన్ గంగూ దాడి చేసి 'భువనగిరి' దుర్గాన్ని ఆక్రమించుకున్నాడు. బహమనీలకు భువనగిరి తూర్పు సరిహద్దు అయ్యింది. కాపయ నాయకుడు హసన్‌గంగూ దాడులను అరికట్టాలని విజయనగర రాజు బుక్కరాయల సాయం కోరాడు. అయినప్పటికీ తన కుమారుడు 'వినాయక దేవుణ్ణి' యుద్ధంలో కోల్పోవాల్సి వచ్చింది. దీంతో మళ్లీ హసన్ గంగూ రెండు సేనల నాయకత్వాన 'మాయున్' సేనానిగా గోల్కొండపైకి, సప్దర్ ఖాన్' నాయకత్వాన ఓరుగల్లు పైకి దండయాత్రలు చేశాడు. కాపయ నాయకుడు అన్నీ కోల్పోయి చివరికి బహమనీ సుల్తాన్‌తో సంధి చేసుకున్నాడు. ఈ సంధి ప్రకారం.. 1. గోల్కొండ, 2. ఓరుగల్లు దుర్గాలను సమర్పించాడు. 300 ఏనుగులు, 2000 గుర్రాలు, 3 లక్షల రూపాయలు యుద్ధ పరిహారంగా చెల్లించాడు.

**ముసునూరి నాయకుల వంశచరిత్రకు ఆధారాలు**
- విలాసతామ్ర శాసనం - ప్రోలయ నాయకుడు
- పోలవరం శాసనం - కాపయనాయకుడు
- కలువచేరు శాసనం - అనితల్లి
- పెంటపాడు శాసనం - చోడ భక్తి రాజు

**కాపయనాయకుడు బిరుదులు**

| | |
|---|---|
| ఆంధ్రదేశాధీశ్వర - | పిల్లలమర్రి శాసనం |
| ఆంధ్రసురత్రాణ- | ఆర్యావటి శాసనం |
| కాపావనీశ్వర - | కలువచేరు శాసనం |

- ఈ వరుస పరాజయాలను ఆసరాగా తీసుకుని తీరాంధ్ర రాజులు స్వతంత్రించారు. ఉత్తర తీరాంధ్ర 'రెడ్డి'రాజుల ఆధీనంలోకి వెళ్లింది. తీరాంధ్ర చేజారిపోయే సమయంలో దక్షిణ తెలంగాణలో ఆమనగల్లు, పిల్లలమర్రి ప్రాంతాలను పాలిస్తున్న 'రేచర్ల సింగమనాయుడు' విజృంభించి కృష్ణానది వరకు తన రాజ్యాన్ని విస్తరించడమే కాకుండా, కృష్ణా, తుంగభద్ర అంతర్వేది ప్రాంతాలను కూడా ఆక్రమించాడు. సింగమనాయకుని తర్వాత రాజైన అనపోతానాయుడు తన తండ్రి మరణానికి కారకుడైన 'కాపయ నాయకుని'పై ప్రతీకారం తీర్చుకోవడానికి ఓరుగల్లు మీద 'దండయాత్ర' చేసి 1366లో కాపయ నాయకుని చంపి భువనగిరి, ఓరుగల్లు మొదలైన దుర్గాలను స్వాధీనం చేసుకున్నాడు. దీంతో 'ముసునూరి' వంశం అంతరించింది. దాదాపు 30 ఏండ్లు ఉత్తర తెలంగాణ ప్రాంతాలు ముసునూరి పాలనలో ఉన్నాయి.

## విద్య, ఉద్యోగ సమాచారం

### పవర్‌గ్రిడ్‌లో...

**మహారత్న కంపెనీ పవర్‌గ్రిడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టులు:** జూనియర్ ఇంజినీర్ (సర్వే ఇంజినీరింగ్), సర్వేయర్, డ్రాఫ్ట్స్‌మ్యాన్
- **అర్హతలు**, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 29
- **వెబ్‌సైట్:** www.powergrid.in

### ఇండియా పోస్ట్ పేమెంట్‌లో...

**ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 9
- **పోస్టులు:** డీజీఎం, జనరల్ మేనేజర్, ఏజీఎం, సీనియర్ మేనేజర్
- **విభాగాలు:** ఫైనాన్స్, టెక్నాలజీ, ఐటీ, ప్రొడక్ట్, ఇంటర్నల్ ఆడిట్, ఆపరేషన్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 17
- **వెబ్‌సైట్:** https://ipponline.com

### నేషనల్ హైవేస్‌లో...

**నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** హెడ్-ఏఎంసీ, టెక్నికల్ టీమ్, ఐటీఎస్ ఇంజినీర్, ట్రాన్స్‌పోర్ట్ ఎకనామిస్ట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 28
- **వెబ్‌సైట్:** www.nhai.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: ఉద్యమ చరిత్ర, ఆధునిక భారతదేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

## డిప్లొమా ప్రోగ్రామ్స్

**సికింద్రాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజేబిలిటీస్ (దివ్యాంగజన్)లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **ప్రోగ్రామ్:** డిప్లొమా ఇన్ ఇండియన్ సైన్ లాంగ్వేజ్ ఇంటర్‌ప్రిటేషన్
- **సీట్ల సంఖ్య:** 20
- **వ్యవధి:** రెండేండ్లు
- **స్టయిఫండ్:** నెలకు రూ. 2000
- **అర్హతలు:** కోర్సును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఇతర అర్హతలు ఉండాలి.

**ఎంపిక:** విద్యార్హతల మార్కుల ఆధారంగా
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
**చివరితేదీ:** ఆగస్టు 20
**వెబ్‌సైట్:** https://www.niepid.nic.in

National Institute for the Empowerment of Persons with Intellectual Disabilities

## ఇంటిగ్రేటెడ్ పీజీ ప్రోగ్రామ్..


**యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో 2024-25 విద్యాసంవత్సరానికి కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

**కోర్సులు**
1. ఐదేండ్ల ఎమ్మెస్సీ - మ్యాథమెటికల్ సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, అప్లయిడ్ జియాలజీ, సైకాలజీ
2. నాలుగేండ్ల బీఎస్సీ (ఆనర్స్/రీసెర్చ్) - కెమిస్ట్రీ
3. ఆరేండ్ల ఎం. ఆప్టోమెట్రీ- మాస్టర్ ఆఫ్ ఆప్టోమెట్రీ
4. ఐదేండ్ల ఐఎంఏ- తెలుగు, హిందీ, లాంగ్వేజ్ సైన్సెస్, ఉర్దూ, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, ఆంత్రోపాలజీ

**మొత్తం సీట్ల సంఖ్య:** 440
**అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులతో 10+2 ఉత్తీర్ణత. సీయూఈటీ యూజీ- 2024 స్కోర్ తప్పనిసరి
**ఎంపిక విధానం:** సీయూఈటీ-2024 స్కోర్, రూల్ ఆఫ్ రిజర్వేషన్
**ముఖ్యతేదీలు**
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఆగస్టు 15
**వెబ్‌సైట్:** http://acad.uohyd.ac.in

# ప్రపంచ క్రీడా జర్నలిస్ట్‌ల దినోత్సవాన్ని ప్రతి ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ ఎఫైర్స్



1. దేశ అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహనాల ఎగుమతిదారు బజాజ్ ఆటో తన మొదటి కొత్త తయారీ కర్మాగారాన్ని ఏ దేశంలో ప్రారంభించింది?
1) హంగేరీ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) బ్రెజిల్
2. అంతర్జాతీయ సౌరకూటమి తన మొదటి అంతర్జాతీయ సౌర ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించనుంది?
1) ముంబయి 2) హైదరాబాద్
3) పుణె 4) న్యూఢిల్లీ
3. Global Liveble City ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలో అత్యుత్తమ నివాసయోగ్యమైన నగరం?
1) వియన్నా 2) ముంబయి
3) న్యూయార్క్ 4) లండన్
4. 2024, జూలైలో భారతీయ బ్యాంకుల రుణం 2025 ఫైనాన్షియల్ ఇయర్‌లో ఎంతకు పెరుగుతుందని ఇండియా రేటింగ్స్ అంచనా వేసింది?
1) 10.1 శాతం 2) 14.5 శాతం
3) 12.2 శాతం 4) 15.4 శాతం
5. ఫిన్‌టెక్ రెగ్యులేటర్‌లో నేరుగా నిమగ్నమయ్యేలా చేయడానికి కింది వాటిలో ఏ సంస్థ ఫిన్‌క్వెరీని ప్రారంభించింది?
1) సెబీ 2) నాబార్డ్
3) ఆర్బీఐ 4) ఎస్‌బీఐ
6. ఆకస్మిక వరదల కారణంగా ఇటీవల వార్తల్లో కనిపించిన న్యోమా-చుషూల్ ప్రాంతం ఏ రాష్ట్రం/ యూటీలో ఉంది?
1) అసోం 2) లడఖ్
3) ఉత్తర ప్రదేశ్ 4) సిక్కిం
7. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 1న నిర్వహిస్తారు? అయితే 2024 థీమ్ ఏంటి?
1) Celebrating Resilience and Healing Hands
2) Lessen the Morality of Covid 19
3) Family Doctors on the FrontLine
4) Healing Hands, Caring Hearts
8. 2024, జూన్‌లో ఏ మహిళా పోలీస్ స్టేషన్ ఐఎస్‌వో 9001:2015 సర్టిఫికేషన్‌ను సాధించింది?
1) సూరత్ మహిళా పోలీస్ స్టేషన్
2) ఇటానగర్ మహిళా పోలీస్ స్టేషన్
3) కోటా మహిళా పోలీస్ స్టేషన్
4) ఇండోర్ మహిళా పోలీస్ స్టేషన్
9. ఏవియేషన్ అనలిటిక్స్ సంస్థ అధికారిక ఎయిర్ లైన్ గైడ్ సంకలనం చేసిన డేటా ప్రకారం, ఏవియేషన్ మార్కెట్లో భారతదేశ స్థానం ?
1) 1వ స్థానం 2) 2వ స్థానం
3) 3వ స్థానం 4) 4వ స్థానం
10. 2024, జూన్‌లో తక్కువ - కర్బన శక్తి అభివృద్ధిని వేగవంతం చేయడంలో భారతదేశానికి సహాయపడటానికి ప్రపంచ బ్యాంక్ రెండో రౌండ్ ఎంత మొత్తాన్ని ఫైనాన్సింగ్‌లో ఆమోదించింది?
1) 1.5 మిలియన్ డాలర్స్
2) 1.5 బిలియన్ డాలర్స్
3) 1.5 ట్రిలియన్ డాలర్స్
4) 2.5 బిలియన్ డాలర్స్
11. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
1) మార్సెలో రెబెలోడ సౌసా
2) జోస్ సోక్రటీస్
3) పాలో రాంజెల్
4) ఆంటోనియో కోస్టా
12. రిమ్ ఆఫ్ ది పసిఫిక్ ఎక్సర్‌సైజ్ 29వ ఎడిషన్‌లో పాల్గొనేందుకు ఇటీవల హవాయిలోని పెర్ల్ హార్బర్‌కి చేరుకున్న భారత నౌకాదళం ఏది?
1) ఐఎన్‌ఎస్ సాత్పుర
2) ఐఎన్‌ఎస్ శివాలిక్
3) ఐఎన్‌ఎస్ సువర్ణ
4) ఐఎన్‌ఎస్ సహ్యాద్రి
13. ఔట్‌లుక్ ప్లానెట్ సస్టెయినబిలిటీ సమ్మిట్, అవార్డ్స్ 2024లో ఏ కంపెనీ సస్టెయినబుల్ గవర్నెన్స్ ఛాంపియన్ అవార్డ్‌ని అందుకుంది?
1) Mazongon Dock Ship builders
2) Hindusthan Shipyard
3) ABG Shipyard
4) Garden Reach Ship builders & Engineers (GRSE) ltd

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.4 | 2.4 | 3.1 | 4.4 |
| 5.3 | 6.2 | 7.4 | 8.2 |
| 9.3 | 10.2 | 11.4 | 12.2 |
| 13.4 | | | |

1. ఏ దేశ నౌకాదళం ఇండియన్ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్‌తో 800 టన్నుల ఓషన్ గోయింగ్ టగ్ కోసం ఒప్పందం కుదుర్చుకుంది?
1) టాంజానియా 2) బంగ్లాదేశ్
3) ఒమన్ 4) సింగపూర్
2. 2024, జూన్ స్థూల వస్తు, సేవల పన్ను సేకరణ ఎంత నమోదయ్యింది?
1) రూ. 1.54 లక్షల కోట్లు
2) రూ. 1.64 లక్షల కోట్లు
3) రూ. 1.74 లక్షల కోట్లు
4) రూ. 1.84 లక్షల కోట్లు
3. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెందిన మంత్రిత్వ శాఖ ఫానా (Fauna) ఆఫ్ ఇండియా చెక్‌లిస్ట్ పోర్టల్‌ను ప్రారంభించింది?
1) మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్
2) మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్
3) మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఫారెస్ట్స్
4) మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ
4. ఫ్రాడ్ ఇన్సూరెన్స్‌ని ప్రారంభించేందుకు ట్రూ కాలర్ ఏ సాధారణ బీమా కంపెనీతో భాగస్వామ్యం కలిగి ఉంది?
1) బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్
2) భారతీ ఆక్సా జనరల్ ఇన్సూరెన్స్
3) హెడీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్
4) రాయల్ సుందరం జనరల్ ఇన్సూరెన్స్
5. ఇటీవల, గ్రామీణ, సెమీ అర్బన్ మార్కెట్‌లలో అధిక విలువైన వినియోగదారుల కోసం యూనియన్ ప్రీమియర్ శాఖలను ఏ బ్యాంక్ ప్రారంభించింది?
1) పంజాబ్ - సింధ్ బ్యాంక్
2) ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
3) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
4) కర్ణాటక బ్యాంక్
6. జీఎస్‌టీ డే ప్రతి సంవత్సరం జూలై 1న నిర్వహిస్తారు. జీఎస్టీ ఏ రాజ్యాంగ సవరణ చట్టం, 2016 ద్వారా అమలు చేశారు?
1) 100 2) 101
3) 102 4) 103
7. ఇటీవల, ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త మేనేజింగ్ డైరెక్టర్, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీఈవోగా ఎవరు నియమితులయ్యారు?
1) గౌరవ్ బెనర్జీ 2) జీతా ఆహిర్
3) వినోద్ గణాత్రా 4) రిషబ్ గాంధీ
8. ఇటీవల, 2024 లియోన్ మాస్టర్ చెస్ టోర్నమెంట్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) ఎం. ప్రాణేశ్
2) విశ్వనాథన్ ఆనంద్
3) ఆదిత్య మిట్టల్
4) ప్రణవ్ ఆనంద్
9. జాతీయ తపాలా ఉద్యోగుల దినోత్సవాన్ని ప్రతిఏటా ఏ రోజున నిర్వహిస్తారు?
1) జూలై 1 2) జూలై 2
3) జూలై 3 4) జూలై 4
10. భారత మాజీ మిడ్‌ఫీల్డర్ భూపేందర్ సింగ్ రావత్ 85 సంవత్సరాల వయస్సులో కన్నుమూశారు. రావత్‌ను అభిమానులు ఏమని పిలిచేవారు?
1) మ్యాంగో 2) బాటిల్
3) స్కూటర్ 4) చీతా
11. కింది వాటిలో ఏ దేశం ఇటీవల కొత్త 3డీ హోలోగ్రాఫిక్ బ్యాంక్ నోట్లను ప్రవేశపెట్టింది?
1) జపాన్ 2) రష్యా
3) ఆస్ట్రేలియా 4) యూఎస్ఏ
12. మార్జినల్ డిప్‌ను సూచిస్తూ 2024 జూన్‌లో ఎన్ని యూపీఐ లావాదేవీలు జరిగాయి?
1) 13.89 బిలియన్లు
2) 12.50 బిలియన్లు
3) 15 బిలియన్లు
4) 13.45 బిలియన్లు
13. ప్రపంచ క్రీడా జర్నలిస్ట్‌ల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఎప్పుడు నిర్వహిస్తారు?
1) జూలై 1 2) జూలై 2
3) జూలై 3 4) జూలై 30
14. ఇటీవల భారతదేశం, థాయ్‌లాండ్ జాయింట్ మిలిటరీ ఎక్సర్‌సైజ్ మైత్రి ఏ ఎడిషన్ థాయ్‌ల్యాండ్‌లో జరిగింది?
1) 14వ 2) 15వ
3) 16వ 4) 13వ
15. ప్రముఖ నవలా రచయిత ఇస్మాయిల్ కదరే మరణించారు. అతను ఏ దేశానికి చెందినవారు?
1) ఉక్రెయిన్ 2) సిరియా
3) హంగేరీ 4) అల్బేనియా

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.2 | 2.3 | 3.3 | 4.3 |
| 5.3 | 6.2 | 7.4 | 8.2 |
| 9.1 | 10.3 | 11.1 | 12.1 |
| 13.2 | 14.4 | 15.4 | |

1. జూలై 1 నుంచి ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) స్థానంలో కొత్త భారతీయ న్యాయ సంహిత, 2023 (బీఎన్ఎస్) కింద మొదటి ఎఫ్ఐఆర్ చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు. చార్మినార్ పోలీస్‌స్టేషన్ ఏ నగరంలో ఉంది?
1) బెంగళూరు 2) హైదరాబాద్
3) లక్నో 4) ముంబయి
2. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ వీ ఆర్ చౌదరి ఏ నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన వెపన్ సిస్టమ్స్ స్కూల్‌ను ప్రారంభించారు?
1) బెంగళూరు 2) న్యూఢిల్లీ
3) హైదరాబాద్ 4) అహ్మదాబాద్
3. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ నేషన్స్ దేశాలు తక్షణ సరిహద్దు రిటైల్ చెల్లింపులను సులభతరం చేయడానికి ఒక రిటైల్ చెల్లింపులను సులభతరం చేయడానికి ఒక వేదికను రూపొందించాలని నిర్ణయించాయి. అయితే అది ఏ సంవత్సరంలో ప్రత్యక్ష ప్రసారం అవుతుందని భావిస్తున్నారు?
1) 2025 2) 2026
3) 2027 4) 2028
4. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చిన్న పెట్టుబడిదారులను సెక్యూరిటీల మార్కెట్‌లో పాల్గొనేలా ప్రోత్సహించడానికి బేసిక్ సర్వీస్ డీమ్యాట్ ప్రోత్సహించడానికి బేసిక్ సర్వీస్ డీమ్యాట్ అకౌంట్ పరిమితిని రూ.2 లక్షల నుంచి ఎంతకు పెంచింది?
1) రూ. 5 లక్షలు 2) రూ. 7 లక్షలు
3) రూ. 10 లక్షలు 4) రూ. 12 లక్షలు
5. ఇటీవల, ఏ బ్యాంక్ ప్రత్యక్ష పన్నులను ఆన్‌లైన్‌లో వసూలు చేసే సదుపాయాన్ని ప్రారంభించి, తమ కస్టమర్లకు వీలు కల్పిస్తుంది?
1) ఐసీఐసీఐ బ్యాంక్
2) యాక్సిస్ బ్యాంక్
3) ఇండస్ఇండ్ బ్యాంక్
4) బంధన్ బ్యాంక్
6. ఇటీవల పీఎఫ్ఆర్‌డీఏ ద్వారా 2023-24 ఫైనాన్షియల్ ఇయర్ కోసం ఏ బ్యాంక్ అటల్ పెన్షన్ యోజన వార్షిక అవార్డును అందుకుంది?
1) బ్యాంక్ ఆఫ్ బరోడా
2) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
3) బ్యాంక్ ఆఫ్ ఇండియా
4) కర్ణాటక బ్యాంక్
7. 2024, జూలైలో పంచకులలో జరిగిన జాతీయ ఇంటర్ స్టేట్ సీనియర్ అథ్లెటిక్స్ - చాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు పతకాన్ని గెలుచుకున్నది?
1) Amlan Borgohain
2) Hima Das
3) Annu Rani
4) Jyothi Yarraji
8. జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన అండర్-23 ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ 2024లో భారతదేశం అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన దేశంగా అవతరించింది. ఈ చాంపియన్‌షిప్‌లో భారతదేశం ఎన్ని బంగారు పతకాలు సాధించింది?
1) 4 2) 2 3) 3 4) 7
9. ప్రపంచ యూఎఫ్‌వో దినోత్సవాన్ని ప్రతి ఏటా ఏ రోజున నిర్వహిస్తారు?
1) జూలై 2 2) జూలై 3
3) జూలై 4 4) జూలై 5
10. జార్ఖండ్ నూతన ముఖ్యమంత్రి?
1) Hemant Soren
2) Champai Soren
3) Prem Singh Tamang
4) పై ఎవరూ కాదు
11. ఇండో మంగోలియా సంయుక్త సైనిక విన్యాసం అయిన నోమాడిక్ ఎలిఫెంట్ 16వ ఎడిషన్ ఏ రాష్ట్రంలో జరుగుతుంది?
1) పంజాబ్ 2) రాజస్థాన్
3) మేఘాలయా 4) ఆంధ్రప్రదేశ్

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.2 | 3.3 | 4.2 | 5.3 |
| 6.4 | 7.3 | 8.4 | 9.1 |
| 10.1 | 11.1 | | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

